క్లుప్తంగా

శ్రీరామనవమి వేడుకలు ప్రారంభం



కాజీపేట: ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని కాజీపేట 63వ డివిజన్ జూబ్లీమార్కెట్ ఆవరణలోని అభయాంజనేయస్వామి దేవాలయంలో శ్రీరామనవమి ఉత్సవాలను ఆలయ ప్రధాన పూజారి జాగర్లపూడి శ్రీనివాస్‌శర్మ బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. అభయాంజనేయుడికి భక్తుల కోలాహలం మధ్య అభిషేకం, సింధూర లేపనం, ప్రత్యేక అలంకరణలు చేశారు. అనంతరం, ఆలయంలోని సీతారామచంద్రస్వామి ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి కల్యాణోత్సవాలకు శ్రీకారం చుట్టారు. పండితులు గణపతి పూజ, నవగ్రహారాధన, కలశస్థాపన చేశారు. ఈనెల 30న ఆలయ ఆవరణలో జరగనున్న సీతారాముల కల్యాణ ఉత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని శ్రీనివాస్‌శర్మ కోరారు.

కిట్స్ అధ్యాపకుడికి డాక్టరేట్



హసన్‌పర్తి: కిట్స్ కళాశాల సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న జి.శ్రవణ్‌కుమార్ డాక్టరేట్ అందుకున్నారు. ఈమేరకు ఆయనకు నిట్ వరంగల్ డాక్టరేట్ ప్రదానం చేసింది. 'ఎక్స్‌పరిమెంట్ స్టడీస్ ఆన్ ఫెర్ఫార్మెన్స్ ఆఫ్ లైమ్ ఫ్లేయాష్ అండ్ సిమెంట్ స్టెబిలైజ్డ్ రీసైకిల్డ్ కాంక్రీట్ అగ్రిగేట్ ఫర్ ది బేస్ కోర్స్ ఆఫ్ లోవాల్యూమ్ రోడ్స్' అనే అంశంపై పరిశోధత్మక వ్యాసాన్ని సమర్పించారు. నిట్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.శంకర్ పర్యవేక్షణలో శ్రవణ్ తన పరిశోధనలు పూర్తిచేశారు. ఈ సందర్భంగా ఆయనను కిట్స్ సెక్రటరీ కెప్టెన్ లక్ష్మీకాంత రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్‌రెడ్డి, సివిల్ విభాగాధిపతి ఎం.శ్రీకాంత్, డాక్టర్ ప్రభాకరాచారి అభినందించారు.

పంట నష్టం వివరాలను నమోదు చేసుకోవాలి

ఖిలా వరంగల్: వడగళ్ల వానతో పంట నష్టపోయిన రైతుల తమ పంట వివరాలను ఈనెల 23నుంచి 30వ తేదీ వరకు నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి విజ్ఞాన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధి రంగశాయిపేట, ఉర్సు, వరంగల్ ఫోర్ట్, వసంతాపూరం, స్తంభంపెల్లి గ్రామాల రైతులు వ్యవసాయ విస్తరణ అధికారి చంద్రకాంత్‌కు వివరాలు అందజేయాలని సూచించారు. మరింత సమాచారం కోసం 99895 83065 నంబర్‌లో సంప్రదించాలని కోరారు. అలాగే, అల్లీపురం, బొల్లికుంట, మామునూరు, గాడిపెల్లి, నక్కలపెల్లి, తిమ్మాపురం, జక్కలొద్ది గ్రామాలకు ఏఈఓ సత్యప్రకాశ్‌కు పంట వివరాలు అందజేయాలని అన్నారు. మరింత సమాచారం కోసం 99638 76613 నంబర్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు.

శ్వేతార్కలో సప్తవర్ణాభిషేకం



కాజీపేట: కాజీపేట శ్వేతార్క మూలగణపతి దివ్యక్షేత్రంలో శోభకృత్ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామి వారికి అర్చకులు సప్తవర్ణాభిషేకాలతో బుధవారం అభిషేకం నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకుడు అయినవోలు అనంత మల్లయ్యశర్మ సిద్ధాంతి ఆధ్వర్యంలో అర్చకులు సిద్ధి, బుద్ధి సమేత వినాయకుడికి నిత్య కల్యాణ వేడుకలు జరిపించారు. దేవతామూర్తుల ఉత్సవ విగ్రహాలను ఆలయ మాఢ వీధుల్లో ఊరేగించారు. ఆలయ సమావేశ మందిరంలో పంచాంగ శ్రవణం చేశారు. అన్నపూర్ణ భవన్‌లో భక్తులందరికి అన్నదానం చేశారు. ఆలయ వైదిక కార్యక్రమాల నిర్వాహకులు రాధాకృష్ణ శర్మ, సాయికృష్ణ శర్మ, రవి, మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు



ఎమ్మెల్యేకు బొకే అందజేస్తున్న నాయకులు

హసన్‌పర్తి: వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్‌కు బీఆర్ఎస్ నాయకులు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను కార్పొరేటర్ సునీల్‌కుమార్, డివిజన్ అధ్యక్షులు మణీందర్‌నాథ్, చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాజు, మాజీ ఉపసర్పంచ్ చింత రమేష్, నాయకుడు సాంబయ్య నాయక్ సన్మానించారు.

ఎస్ఎస్‌కే సేవా సమాజ్ కార్యవర్గం

వరంగల్ చౌరస్తా: వరంగల్ మట్టివాడ ఎస్ఎస్‌కే సేవా సమాజ్ నూతన పాలక వర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా డాక్టర్ విశ్వనాథ్ దీపక్ శోధన్, ఉపాధ్యక్షుడిగా కొనేరి రాజ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా టంకు నాగరాజు, కార్యదర్శిగా మారాటి ధర్మరాజు, కోశాధికారిగా మామిడి రాంకిషన్ ఎన్నుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

హనుమకొండలోని రాజరాజ నరేంద్రాంధ్ర భాషా నిలయంలో పాల్గొన్న కవులు



హనుమకొండ డీఈఓ కార్యాలయం ఆవరణలో ఉగాది ఉత్సవాల్లో పాల్గొన్న టీపీయూఎస్ ప్రతినిధులు, బాధ్యులు



ఘనంగా ఉగాది, పంచాంగ శ్రవణాలు

శోభకృత్ నామ సంవత్సర ఉగాది వేడుకలను నగర వ్యాప్తంగా ప్రజలు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. షడ్రుచుల పచ్చడి, భక్ష్యాలను ఆరగించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో అర్చకులు పంచాంగ పఠనం చేశారు. పలుచోట్ల కవులు కవి సమ్మేళనం నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్



పోతన కళాపీఠంలో పంచాంగం పుస్తకాలను ఆవిష్కరిస్తున్న కవులు, కళా సమితి సభ్యులు



శివనగర్ ఆర్యవైశ్య భవనంలో పంచాంగ శ్రవణంలో ఆర్యవైశ్యులు



మడికొండలోని మెట్టుగుట్ట దేవాలయంలో పంచాంగ శ్రవణం వింటున్న భక్తులు



ఆర్టీసీ వరంగల్ -1 డిపోలో ఉగాది పచ్చడి సేవిస్తున్న డిపో మేనేజర్ శ్రీనివాస్‌రావు, ఉద్యోగులు



వాసవి క్లబ్ హసన్‌పర్తి ఆధ్వర్యంలో పంచాంగ పఠనం చేస్తున్న పురోహితుడు రమేష్ శర్మ



దయానందకాలనీలోని కనకదుర్గామాత ఆలయంలో పంచాంగ పఠనం



47వ డివిజన్‌లో ముస్లింలకు ఉగాది పచ్చడి, భక్ష్యాలు తినిపిస్తున్న కార్పొరేటర్ నర్సింగరావు



ఉగాది వేడుకల్లో హాజరైన హంటర్‌రోడ్డులోని ఆకృతి అవెన్యూ అపార్టుమెంట్ వాసులు



ఉగాది పచ్చడి అందజేస్తున్న బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్‌రెడ్డి



చంద్రమౌళేశ్వర దేవాలయంలో పంచాంగ శ్రవణం నిర్వహిస్తున్న పూజారి శ్రీనివాసశర్మ

అభయాంజనేయస్వామి ఆలయానికి స్టీల్ ఆర్చీ బహూకరణ



మడికొండ: గ్రేటర్ వరంగల్ పరిధిలోని 46వ డివిజన్ మడికొండ ఎస్సీ కాలనీలోని అభయాంజనేయస్వామి ఆలయానికి స్టీల్ ఆర్చీని వస్కుల నర్సయ్య – లక్ష్మి దంపతులు, కుటుంబ సభ్యులు సంగీత్, మమత బుధవారం బహూకరించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు బొల్లికొండ వినోద్, గాండ్ల భిక్షపతి, వస్కుల దేవేందర్, రాసమల్ల వెంకటస్వామి, నమిండ్ల ప్రభాకర్, వస్కుల శివ, భాస్కర్, నాగరాజు, రమేష్, గడ్డం శ్రీనివాస్, తిరుపతి, అరూరి మోహన్, స్వామి పాల్గొన్నారు.

అర్చకుడికి సత్కారం



వరంగల్ చౌరస్తా: హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో బుధవారం ఉగాది వేడుకల సందర్భంగా వరంగల్ స్టేషన్‌రోడ్డు కాశీవిశ్వేశ్వర స్వామి దేవాలయం అర్చకుడు లంకా శివకుమార్‌కు సన్మానించారు. ఈమేరకు మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, టీఎస్ఐడీసీ వేణుగోపాలచారి, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్ చేతుల మీదుగా శివకుమార్ ప్రశంసపత్రం స్వీకరించారు.

ఐనవోలు: స్థానిక శ్రీమల్లికార్జునస్వామి ఆలయంలో ముఖ్య అర్చకుడిగా విధులు నిర్వహిస్తున్న ఐనవోలు మధుకర్ శర్మను దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి, టీఎస్ఐడీసీ చైర్మన్ వేణు గోపాలాచారి, ఎండోమెంట్ కమిషనర్ అనిల్‌కుమార్ సన్మానించారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది వేడుకల్లో రాష్ట్రంలోని పలు దేవాలయాల్లో విధులు నిర్వహిస్తున్న అర్చకులను సన్మానించారు.

భారతీయ సంస్కృతిని పెంపొందించాలి



మాట్లాడుతున్న చీఫ్ విప్ వినయ్‌భాస్కర్

హన్మకొండ: భారతీయ సంస్కృతిని పెంపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ సూచించారు. హనుమకొండ నక్కలగుట్టలో ప్రవాసీ రెడ్డి పేరెంట్స్ అసోసియేషన్ ప్రథమ వార్షికోత్సవం, ఉగాది వేడుకలు బుధవారం జరిగాయి. ముందుగా పురోహితుడు పంచాంగ శ్రవణం చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో చీఫ్‌విప్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి చాలా గొప్పదని వివరించారు. తమ సంస్కృతిని ప్రవాసీ అసోసియేషన్లు విశ్వవ్యాప్తం చేయాలని కోరారు. ప్రవాసీ రెడ్డి పేరెంట్స్ అసోసియేషన్‌కు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ తానా సభలకు అమెరికా వెళ్లినప్పుడు తనను ఎంతో ఆప్యాయంగా చూసుకున్నారని గుర్తుచేశారు. ప్రవాసీ రెడ్డి పేరెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అంజీవర్ధన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జనగామ జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి, కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి, నేతాని శ్రీనివాస్‌రెడ్డి, బీరవెల్లి భరత్ కుమార్‌రెడ్డి, రెంటాల కేశవరెడ్డి, ఉష, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మానవ విలువలను కాపాడుకోవాలి



విద్యార్థికి ప్రశంసపత్రం అందజేస్తున్న కుడా చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్, తదితరులు

హన్మకొండ / హన్మకొండ అర్బన్: విద్యార్థులకు చదువుతోపాటు మానవ విలువలు కూడా పెంపొందించాలని కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజు యాదవ్, వరంగల్ వెస్ట్ జోన్ డీసీపీ ఎండీ.బారి సూచించారు. హనుమకొండలోని అంబేద్కర్ భవన్‌లో బాలసముద్రంలోని శ్రీనివాస గురుకుల్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు మంగళవారం రాత్రి జరిగాయి. ముఖ్య అతిథులుగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశలోనే లక్ష్యాన్ని ఎంచుకుని ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగితే విజయం సాధించవచ్చని వివరించారు. విద్యార్థులు మొబైల్ ఫోన్స్, టీవీలకు దూరంగా ఉంటూ పుస్తకాల్లోని జ్ఞానాన్ని గ్రహించాలని సూచించారు. అనంతరం జాతీయ గణిత ఒలింపియాడ్ విజేతలు, రాష్ట్రస్థాయి ర్యాంకులు, క్రీడా విభాగంలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సోమరత్నం, డైరెక్టర్ శ్రీనివాస్, వడుప్సా జిల్లా అధ్యక్షుడు ఎం.సతీష్ కుమార్, ప్రెస్ క్లబ్ మాజీ ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ల వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

పన్ను చెల్లింపుదారులకు అండగా..



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న హరికృష్ణ, తదితరులు

వరంగల్: ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు చట్టపరంగా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని సీఐఆర్‌సీ (ఐసీఏఐ) వరంగల్ బ్రాంచ్ చైర్మన్ రాయబారపు హరికృష్ణ అన్నారు. ఆదాయ పన్ను నోటీసులు, టీడీఎస్‌ల చెల్లింపులపై ఈనెల 24వ తేదీన హంటర్‌రోడ్డులోని ఐసీఏఐ భవన్‌లో నిర్వహిస్తున్న అవగాహన సదస్సుకు సంబంధించిన కరపత్రాలను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాణిజ్య, వ్యాపార వర్గాలు, పన్ను చెల్లింపుదారులు అధిక సంఖ్యలో పాల్గొని వారి సందేహాలను నివృత్తి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సీఏ భగవన్ దాస్ ముందడ, కార్యదర్శి సీఏ సత్యనారాయణ పూజారి, కోశాధికారి రామకృష్ణ పాల్గొన్నారు.

సంఘాలు సభ్యుల అభ్యున్నతికి దోహదం



సమావేశంలో మాట్లాడుతున్న యాకోబు

ఖిలా వరంగల్: సభ్యుల అభ్యున్నతి కోసం పరపతి సంఘాలు దోహదపడుతాయని స్నేహ సహకార పరపతి సంఘం కోశాధికారి ఆకులపెల్లి యాకోబు అన్నారు. ఈమేరకు ఖిలా వరంగల్ పడమరకోటలో సంఘ అధ్యక్షుడు మిట్టపల్లి కట్టమల్లు అధ్యక్షతన బుధవారం జరిగిన స్నేహ సహకార పరపతి సంఘం 3వ వార్షికోత్సవ సమావేశంలో యాకోబు మాట్లాడారు. సభ్యులందరి సహకారంతో 2018లో సంఘం ఏర్పడిందని గుర్తుచేశారు. సభ్యులకు రూపాయి వడ్డీకే అధిక మొత్తంలో రుణాలు అందజేసి సంఘ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం సంఘ వార్షిక నివేదికను సభ్యుల ముందు ప్రవేశపెట్టగా సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎనుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా మిట్టపెల్లి కట్టమల్లు, అధ్యక్షుడిగా నమిండ్ల కుమారస్వామి, ఉపాధ్యక్షులుడిగా నందనబోయిన కుమారస్వామి, ప్రధాన కార్యదర్శిగా గద్దల మనోహర్, సహాయ కార్యదర్శిగా కాగితాల ఎల్లయ్య, కోశాధికారిగా ఆకులపెల్లి యాకోబు ఉన్నారు. సమావేశంలో సభ్యులు శోభన్‌బాబు, మైదం జయపాల్ పాల్గొన్నారు.

శ్రీరామనవమి కరపత్రం ఆవిష్కరణ



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న గుడి చైర్మన్ రవీందర్, తదితరులు

ఖిలా వరంగల్: శ్రీరామనవమి సందర్భంగా ఈనెల 30వ తేదీన వరంగల్ శంభునిపేటలోని అభయాంజనేయస్వామి దేవాలయంలో జరగనున్న సీతారామచంద్రస్వామి కల్యాణ మహోత్సవ ఆహ్వాన కరపత్రాన్ని ఆలయ చైర్మన్ కర్నె రవీందర్, తదితరులు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 ఏళ్లుగా దాతల సహకారంతో సీతారామచంద్రస్వామి కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కల్యాణాన్ని విజయవంతం చేయాలన్నారు. బండారి విద్యాసాగర్, సత్యనారాయణ, రాజేష్, రుక్మాచారి, కత్తి సాంబయ్య, జగదీశ్వర్, సురేందర్, దేవేందర్, సుధాకర్, సంపత్ పాల్గొన్నారు.

ప్రతిపాదనలకే సెంట్రల్ లైటింగ్ పరిమితం

- కాజీపేట చౌరస్తా – సోమిడి రహదారిలో అంధకారం
- ఇబ్బంది పడుతున్న వాహనదారులు

కాజీపేట: కాజీపేట చౌరస్తా నుంచి సోమిడి క్రాస్ రోడ్డు వరకు సెంట్రల్ లైటింగ్ ప్రతిపాదనలు ప్రకటనలకే పరిమితం అయ్యాయి. నిత్యం రద్దీగా ఉండే ఈ దారిలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని అధికారుల చుట్టూ ప్రజలు తిరుగుతున్నా ఫలితం లేదు. సోమిడి రోడ్డులో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు గతంలో వరంగల్ మున్సిపల్ అధికారులు నిధులు మంజూరైనట్లుగా ప్రకటించారు. దీంతో సోమిడి రోడ్డులో లైటింగ్ ఏర్పాటు చేస్తే రాత్రి వేళల్లో వెలుతురు ఉంటుందని అందరు ఆశించారు. మూడేళ్లుగా అధికారులు ఆ ఊసే ఎత్తడం లేదు. ఈ విషయంపై గ్రీవెన్స్‌సెల్‌లో పలుమార్లు కమిషనర్, మేయర్‌లకు స్థానికులు ఇచ్చిన వినతి పత్రాలు బుట్టదాఖలే అయ్యాయి. ఏడాది క్రితం అప్పటి కమిషనర్ స్వయంగా స్థానిక కార్పొరేటర్లతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించి సెంట్రల్ లైటింగ్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అయినా ఆచరణలో అమలు కాలేదని స్థానికులు వాపోతున్నారు.



సోమిడి రోడ్డు తరచూ ప్రమాదాలు

కాజీపేట చౌరస్తా నుంచి సోమిడి క్రాస్ రోడ్డు వరకు సెంట్రల్ లైటింగ్ లేకపోవడంతో రాత్రి వేళలో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ రోడ్డులో వీధి దీపాలు సక్రమంగా వెలుగడం లేదు. పాదచారులు రోడ్డు దాటే క్రమంలో ద్విచక్ర వాహనాలు తగిలి ప్రమాదాలకు గురవుతున్నారు. అలాగే కుక్కలు, పందుల బెడద అధికంగా ఉంది. అవి కూడా ప్రమాదాలకు కారణమవుతున్నాయి. ఈక్రమంలో వాటిని పట్టణం నుంచి దూరంగా తరలించాలని స్థానికులు కోరుతున్నారు. అధికారులు స్పందించి ప్రజా ప్రయోజనార్థం సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

సమస్యల్లో 5వ డివిజన్

- అడుగడుగునా పైపులైన్ లీకేజీలు
- అధ్వానంగా అంతర్గత రోడ్లు, డ్రెయినేజీ
- ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు

హన్మకొండ చౌరస్తా: హనుమకొండలోని 5వ డివిజన్‌లో సమస్యలు తిష్ట వేశాయి. సుమారు 20వేలకు పైగా జనాభాగల డివిజన్‌లో పదివేల పైచిలుకు ఓటర్లు ఉన్నారు. అందులో అత్యధిక శాతం ప్రజలు పేద, మధ్య తరగతి కుటుంబాల వారే. దినసరి కూలీలు, దుకాణాల్లో పనిచేసే గుమస్తాలు, ప్రైవేట్ ఉద్యోగాలు చేసేవారు ఈ డివిజన్‌లో ఎక్కువగా నివసిస్తున్నారు.

ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు

కొత్తూరు జెండా, కొత్తూరు, సుభాష్‌నగర్, దాసరివాడ, ఎరుకులవాడ, బుద్ధ భవన్, సుందరయ్యనగర్, హనుమాన్‌నగర్ కాలనీ ఫేజ్ 1, 2తో పాటు రెడ్డికాలనీలో కొంతభాగం 5వ డివిజన్ పరిధిలోకి వస్తాయి. ఆయా ప్రాంతాల్లో అంతర్గత రోడ్లు గుంతలుపడి అధ్వానంగా తయారయ్యాయి. అస్తవ్యస్తంగా మారిన సైడ్ డ్రెయినేజీ వ్యవస్థతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డివిజన్‌లోని కొత్తూరు, దాసరివాడ, రెడ్డికాలనీ, బుద్ధ భవన్ ప్రాంతాల్లో మున్సిపల్ తాగునీటి పైపులైన్‌కు లీకేజీలు సర్వసాధారణమయ్యాయి. పైపులైన్ లీకేజీలతో తాగునీరు కలుషితం అవుతోందని అనేకసార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



రెడ్డికాలనీలో శ్రీనివాసరెడ్డి ఆస్పత్రి వద్ద లీకేజీతో వృథాగా పోతున్న తాగునీరు



కేయూ బైపాస్ రోడ్డులో శారదా గార్డెన్ వద్ద..

కౌన్సిల్‌లో చర్చించినా ఫలితం లేదు



పేద, మధ్యతరగతి ప్రజలు ఉండే 5వ డివిజన్‌లో అంతర్గత రోడ్లు, సైడ్ డ్రెయినేజీలు అధ్వానంగా ఉన్నాయి. తాగునీటి పైపులైన్ లీకేజీలతో కలుషితనీరు సరఫరా అవుతోందని ప్రతీ కౌన్సిల్ సమావేశంలో చర్చ లేవనెత్తినా అధికారులు పట్టించుకోవడం లేదు.

– పోతుల శ్రీమన్నారాయణ, కార్పొరేటర్, 5వ డివిజన్

అధికారులు ఇటు వచ్చింది లేదు



మా డివిజన్‌లో ఒక్క రోడ్డు కూడా సరిగా లేదు. గుంతలుపడి అధ్వానంగా ఉన్నాయి. రాత్రివేళల్లో వాహనదారులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. అస్తవ్యస్తంగా మారిన సైడ్ డ్రెయినేజీలతో మురుగునీరు సాఫీగా ముందుకు వెళ్లడంలేదు.

– సురేందర్, కొత్తూరు పోచమ్మగుడి

గాయత్రినగర్ కాలనీ కమిటీ ఎన్నిక



ఎన్నికైన కమిటీ సభ్యులు

హన్మకొండ అర్బన్: గాయత్రినగర్ కాలనీ కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎం.అశోక్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా జి.కొమురయ్య, ఉపాధ్యక్షుడిగా జి.జగపతిరావు, కోశాధికారిగా పి.కిషన్, కార్యవర్గ సభ్యులుగా కె.శ్రీకాంత్, ఎస్.సారయ్య, పరశురాములు, సతీష్, జి.రవీందర్, బి.లవకుమార్, ఈ.తిలక్ రెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భగా వారిని పలువురు అభినందించారు.